జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓటరు లిస్టు విడుదల

ఓటర్ లిస్టును విడుదల చేస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 10 : త్వరలో నిర్వహించనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీల స్థానాలు, ఆయా గ్రామాల ఎన్నికల ఓటరు లిస్టును మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బషీరుద్దీన్ ఎంపీవో సత్యనారాయణరెడ్డితో కలిసి సోమవారం విడుదల చేశారు. గ్రామాల వారీగా ఓటరు లిస్టు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. గ్రామాల్లోని బూత్‌ల వారీగా ఓటరు లిస్టును విడుదల చేశామని, లిస్టులో ఏమైనా తప్పులు ఉంటే ప్రజా ప్రతినిధులు, ఓటర్లు బూత్ లెవెల్ అధికారుల దృష్టికి తీసుకరావాలని సూచించారు. సీనియర్ అసిస్టెంట్ విఠల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులు

కామారెడ్డి, ఫిబ్రవరి 10 : కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో సోమవారం నిర్వహించిన 11వ జిల్లా స్థాయి యూత్ అండ్ ట్రాయాత్లీన్ సెలక్షన్స్‌లో జిల్లా నలుమూలల నుంచి దాదాపు 290 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. ప్రతిభ చూపిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 18, 19వ తేదీల్లో హైదరాబాద్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి జగన్నాథం, అసోసియేషన్ అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, కార్యదర్శి అనిల్ కుమార్, దత్తాద్రి, అతికుల్లా, శ్రీనివాస్, శివాగౌడ్, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థికి సన్మానం

జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి (అండర్-16) అథ్లెటిక్స్‌లోని 400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం సాధించిన పట్టణంలోని వివేకానంద బీటాపర్ పాఠశాల విద్యార్థి బూర్ల సంజు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యాడు. మిగతా క్రీడాకారులు అకిల్, అరుణ్, విద్యంత్ గౌడ్ తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులను సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళాశాల సందర్శన

మాచారెడ్డి, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఇంటర్ ద్వితీయ సంవత్సరం ప్రాక్టికల్స్‌ను పరిశీలించారు. ప్రతి ఒక్కరూ మెరుగైన గ్రేడ్‌లను సాధించి వందశాతం కళాశాల ఉత్తీర్ణత సాధనకు కృషి చేయాలని అధ్యాపకులు, విద్యార్థులకు సూచించారు. ఆయన వెంట అధ్యాపకులు నర్సింహులు, శ్రీనివాస్, సుదర్శన్ ఉన్నారు.

పాఠశాలల పరిశీలన

కామారెడ్డి రూరల్, ఫిబ్రవరి 10 : కామారెడ్డి మండలంలో పలు పాఠశాలలను ఎంఈవో ఎల్లయ్య సోమవారం పరిశీలించారు. విద్యార్థుల శక్తిసామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీ చిరంజీవి పాల్గొన్నారు.

వైకుంఠధామాన్ని పరిశీలించిన అధికారులు

కాద్లాపూర్‌లోని వైకుంఠధామాన్ని పరిశీలిస్తున్న ఎంపీవో సత్యనారాయణరెడ్డి

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని కాద్లాపూర్ గ్రామంలో ఉన్న వైకుంఠధామాన్ని అధికారులు పరిశీలించారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'అంత్యక్రియలకు అవస్థలు' అనే శీర్షికన ఈ నెల 9న (ఆదివారం) ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీవో సత్యనారాయణరెడ్డి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ గంగాధర్‌తో కలిసి సోమవారం వైకుంఠధామాన్ని పరిశీలించారు. వైకుంఠధామంలో ధ్వంసమైన నీటి పైప్‌లైన్లు, వాష్ బేసిన్, విరగ్గొట్టిన తలుపులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైకుంఠధామంలోని వసతి సౌకర్యాలపై నివేదికను సిద్ధం చేసి ఉన్నతాధికారులకు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయన వెంట గ్రామ పంచాయతీ కార్యదర్శి షెహనాజ్ సుల్తానా ఉన్నారు.

మురికి కాలువలు శుభ్రం

బీబీపేట్(దోమకొండ), ఫిబ్రవరి 10 : దోమకొండ మండలం అంచనూర్ గ్రామంలో పంచాయతీ సిబ్బంది మురికి కాలువలను శుభ్రం చేయించారు. 'నమస్తే తెలంగాణ' దినపత్రికలో 'పారిశుద్ధ్యం అస్తవ్యస్థం' అనే శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి ఉన్నతాధికారులు స్పందించారు. డీఎల్‌పీవో శ్రీనివాస్ ఆదేశాలు, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ సూచనల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ అంచనూర్‌లోని గాంధీ విగ్రహ సమీపంతోపాటు పలు వార్డుల్లో మురుగు కాలువలను శుభ్రం చేయించారు. కాలనీ వాసులు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అంచానూర్‌లో మురుగు కాలువను శుభ్రం చేయిస్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి

పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

తాడ్కోల్‌లో ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొన్న ఎంపీవో

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 10 : బాన్సువాడ మండలంలోని గ్రామ పంచాయతీల్లో పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్‌ను చేపట్టామని ఎంపీవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. మండలంలోని తాడ్కోల్ గ్రామంలో పన్నుల వసూలుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో సోమవారం ఆయన పాల్గొన్నారు. పంచాయతీ కార్యదర్శుల బృందం చేపడుతున్న ప్రత్యేక డ్రైవ్‌ను ఆయన పరిశీలించారు. గ్రామంలో వసూలు చేసిన పన్నుల వివరాలను పంచాయతీ కార్యదర్శి ప్రశాంతిని అడిగి తెలుసుకున్నారు. కార్యదర్శి సృజన్‌రెడ్డి, కారోబార్ హన్మాండ్లు తదితరులు ఉన్నారు.

దివ్యాంగుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 10 : నస్రుల్లాబాద్ మండలం వైలారం గ్రామ శివారులో ఉన్న ఫంక్షన్ హాల్‌లో మండల దివ్యాంగుల సంఘం నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ మాట్లాడుతూ.. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు దివ్యాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించడమో, కాంగ్రెస్ పార్టీని అంతం చేసుకోవడమో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తేల్చుకోవాలని అన్నారు. ఆర్టీసీలో దివ్యాంగులకు ఉచిత ప్రయాణం, నెలకు రూ. ఆరు వేల పింఛన్ ఇస్తామన్న హామీని నెరవేర్చలేదన్నారు. కార్యక్రమంలో నూతన మండల అధ్యక్షుడు భాస్కర్, ఉపాధ్యక్షురాలు రాథోడ్ కవిత, జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్, బీర్కూర్ అధ్యక్షుడు ముఖీం పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన డీఏవో

రైతులతో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్

నస్రుల్లాబాద్, ఫిబ్రవరి 10 : బీర్కూర్ మండలంలోని రైతునగర్, కొల్లూరు, దామరంచ గ్రామాల్లోని వరి పంట పొలాలను జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్ సోమవారం పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సాగు నీటి సమస్య ఉందని రైతులు డీఏవో దృష్టికి తీసుకెళ్లగా నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చూస్తామని అన్నారు. ఆయన వెంట ఏడీఏ అరుణ, ఎంఏవో కార్తీక్, ఏఈవో మీనా ఉన్నారు.

బాలుర వసతి గృహంలో వైద్య పరీక్షలు

మాచారెడ్డి, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు మాచారెడ్డి పీహెచ్‌సీ వైద్యుడు ఆదర్శ్ ఆధ్వర్యంలో సోమవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. 43 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరం ఉన్న 22 మందికి మందులను పంపిణీ చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు. కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్‌రావు, ఏఎన్ఎం లావణ్య, రజిత, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

'నాణ్యమైన విద్యుత్ అందిస్తాం'

మాచారెడ్డి, ఫిబ్రవరి 10 : రైతుల పంట పొలాలకు, గృహ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరాను అందజేస్తామని చైర్మన్ సీజీఆర్ఎఫ్-2 టీజీఎన్పీడీసీఎల్ నారాయణ అన్నారు. మండలంలోని చుక్కాపూర్ విద్యుత్ సబ్‌స్టేషన్‌లో సోమవారం నిర్వహించిన కామారెడ్డి రూరల్ సబ్‌డివిజన్ విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు, గృహవినియోగదారులకు ఎలాంటి ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఈ శ్రావణ్‌కుమార్, డీఈ కళ్యాణ్‌చక్రవర్తి, ఏడీఈ నరేశ్‌కుమార్, విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

సదుపాయాలు కల్పించాలని వినతి

కామారెడ్డి, ఫిబ్రవరి 10 : ఈ నెల 13వ తేదీన సబ్-ఈ-భారాత్ (జగ్నీకి రాత్) పండుగ ఉన్నందున మసీదుల వద్ద సదుపాయాలు కల్పించాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌రెడ్డికి మాజీ కౌన్సిలర్లు సోమవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మహ్మద్ షేరు, గడుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

కానిస్టేబుళ్లకు శిక్షణ

కానిస్టేబుళ్లకు శిక్షణ ఇస్తున్న సీనియర్ పోలీసు అధికారులు

కామారెడ్డి, ఫిబ్రవరి 10 : జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో నూతనంగా వచ్చిన కానిస్టేబుళ్లకు ఎస్పీ సింధూశర్మ ఆదేశాల మేరకు సోమవారం రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ పోలీసు అధికారులు మాట్లాడుతూ.. క్రమ శిక్షణ, నిజాయితీతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. అంకిత భావంతో సేవలందిస్తూ స్టేషన్‌కు వచ్చిన బాధితులకు భరోసా ఇవ్వాలన్నారు. బందోబస్తుకు వెళ్లేటప్పుడు డ్యూటీలో ఎలా ఉండాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బాన్సువాడ, ఎల్లారెడ్డి డీఎస్పీలు, పట్టణ సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐ తిరుపతయ్య, నరేశ్, రామన్, ఎస్సైలు, నూతన కానిస్టేబుల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

భిక్కనూరు, ఫిబ్రవరి10 : మండలంలోని జంగంపల్లి గ్రామంలో గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి బీజేపీ మండల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం భూమిపూజ నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తిర్మలేశ్, గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్, ప్రమీల, పావని, బాల్‌రెడ్డి, ప్రవీణ్ గౌడ్, ప్రవీణ్ చారి, చంద్రం, రాము, నరేశ్, రాములు, ఎల్లయ్య, శ్రీను, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న సామాజిక తనిఖీ

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 10 : బాన్సువాడ మండలంలో 2023-24 ఏడాదిలో నిర్వహించిన ఉపాధిహామీ పనుల సామాజిక తనిఖీ కొనసాగుతున్నది. సామాజిక తనిఖీ బృందం సభ్యులు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ఉపాధిహామీ కూలీల జాబ్‌కార్డును పరిశీలించారు. గ్రామంలో నిర్వహించిన పనులకు కూలీలు వచ్చారా లేదా అనే కోణం లో మస్టర్లను పరిశీలించి కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 13న మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ మండల ప్రజా వేదిక ఉంటుందని డీఆర్పీలు తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల మాడల్ హౌస్ నిర్మాణ పనుల పరిశీలన

ఇందిరమ్మ ఇండ్ల మాడల్ హౌస్ పనులను పరిశీలిస్తున్న డీఈఈ సుభాష్

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 10: మండల పరిషత్ కార్యాలయం పక్కన నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల మాడల్ హౌస్ నిర్మాణ స్థలాన్ని గృహ నిర్మాణ శాఖ డీఈఈ సుభాష్ సోమవారం పరిశీలించారు. 'నమస్తే తెలంగాణ' దిన పత్రికలో సోమవారం 'ప్రారంభం కాని ఇందరమ్మ ఇండ్ల మాడల్ హౌస్ నిర్మాణ పనులు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు నిర్మాణం చేపడుతున్న స్థలాన్ని ఎంపీడీవో ప్రభాకర్‌తో కలిసి పరిశీలించారు. నిర్మాణం మధ్యలో అడ్డుగా ఉన్న చెట్లను తొలగించి వెంటనే పనులు ప్రారంభించాలని, త్వరగా గృహ నిర్మాణం పూర్తి చేయాలని సూచించారు. ఆయన వెంట గృ హ నిర్మాణ శాఖ ఏఈ అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమామ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై అవగాహన

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 10: బొల్లారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్‌పై షీ టీమ్ కానిస్టేబుల్స్ సుప్రియ, శ్రీనివాస్ సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఎచ్ఎం బాలాజి, పీడీ సుకుమార్, ఉపాధ్యాయులు సుమిత్ర, వనిత, పద్మ, రజిత, షకీల్, చందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సంఘాలను బలోపేతం చేయాలి

నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల లావాదేవీలను ఆడిట్ చేస్తున్న సిబ్బంది

ఎల్లారెడ్డి ఐకేపీ కార్యాలయంలో లోకోస్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్న అధికారులు

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి 10: మండలంలోని మహిళా సమాఖ్య సంఘాల బలోపేతానికి కృషి చేయాలని ఐకేపీ డీపీఎం సుధాకర్ అన్నారు. నాగిరెడ్డిపేట ఐకేపీ కార్యాలయాన్ని సోమవారం ఆయన సందర్శించారు. సమాఖ్య రికార్డులు, లావాదేవీలను పరిశీలించారు. జాతీయ గ్రామీణ జీవనోపాధి పథకాన్ని లోకోస్ పోర్టల్(వెబ్‌సైట్)లో మండల సమాఖ్య వివరాలను నమోదు చేయాలని ఏపీఎం జగదీశ్ అకౌంట్‌ంట్ రాజుకు సూచించారు.

మహిళా సంఘాల లావాదేవీల ఆడిట్..

నాగిరెడ్డిపేట, ఫిబ్రవరి10: మండలంలోని 12 గ్రామాలకు చెందిన మహిళా సంఘాల లావాదేవీల ఆడిట్ చేపడుతున్నట్లు ఐకేపీ ఏపీఎం జగదీశ్ తెలిపారు. పోచారం, మాల్తుమ్మెద1, మాల్తుమ్మెద2, నాగిరెడ్డిపేట1, నాగిరెడ్డిపేట2,లింగంపల్లికలాన్, తాండూర్, కిచ్చన్నపేట1, కిచ్చన్నపేట2, రాఘవపల్లి, వెంకంపల్లి గ్రామాలకు సంబంధించిన 2024-25 సంవత్సర గ్రామ సంఘం లావాదేవీలు, జమ, ఖర్చులను ఆడిట్ చేస్తున్నామన్నారు. జిల్లా సీబీవో ఆడిటర్ రవి కుమార్,అకౌంటెంట్ రాజు ఉన్నారు.

లోకోస్ యాప్‌లో నమోదుపై అవగాహన..

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 10: లోకోస్ యాప్‌లో నమోదు చేసే విధానంపై పట్టణంలోని ఐకేపీ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్లకు అవగాహన నిర్వహించారు. మండల సమాఖ్య ఆర్థిక లావాదేవీలు లోకోస్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉండడంతో దానిపై డీపీఎం ఐబీ సుధాకర్ అవగాహన కల్పించారు.

గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

నిజాంసాగర్, ఫిబ్రవరి 10 : నిజాంసాగర్ ప్రధాన కాలువలో ఆదివారం పడి గల్లంతైన వ్యక్తి మృతదేహం సోమవారం లభ్యమైంది. ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం.. ఎల్లారెడ్డి మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన కర్రె విఠల్ (40) మిషన్ భగీరథలో అవుట్ సైడ్ కింద విధులు నిర్వహిస్తున్నాడు. ఆదివారం ఉదయం మహ్మద్‌నగర్ నుంచి గున్కుల్ వెళ్లే దారిలో నిజాంసాగర్ ప్రధాన కాలువలో చేపలు పట్టే ప్రయత్నంలో ప్రమాదవశాత్తు కాలువలో పడి గల్లంతయ్యాడు. అధికారులు ప్రాజెక్టు నుంచి నీటి విడుదలను నిలిపి విఠల్ కోసం గాలింపు చేపట్టారు. సోమవారం ఉదయం మహ్మద్‌నగర్ మండలం బూర్గుల్ గ్రామ శివారులోని నిజాంసాగర్ ప్రాజెక్టు ప్రధాన కాలువలో డిస్ట్రిబ్యూటర్ 3 వద్ద మృతదేహం లభ్యమైంది. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించారు. మృతుడి భార్య సునీత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

రామారెడ్డి, ఫిబ్రవరి 10: మండలంలోని పోసానిపేట్ గ్రామంలో బట్టు రాజయ్య అనే వ్యక్తి సోమవారం గుండెపోటుతో చనిపోయాడు. విషయం తెలుసుకున్న ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. వారిని ఓదార్చి 12 వేల రూపాయల ఆర్థిసాయం అందజేశారు.

గర్భిణులకు వైద్య పరీక్షలు

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 10: పట్టణంలోని వెల్‌నెస్ సెంటర్‌లో డాక్టర్ శరత్‌కుమార్ గర్భిణులకు సోమవారం ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన కార్యక్రమంలో రక్త, మూత్ర, ఆరోగ్య పరీక్షలు చేపట్టారు. అవసరమున్న వారికి అక్కడికక్కడే ఐరన్, కాల్షియం, ఫోలిక్ యాసిడ్ మాత్రలు అందజేశారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజేశ్వరి, ఏఎన్ఎంలు ఇందిర, సరిత, ఆశ కార్యకర్తలు మంజుల, నవిత, అంజుమణి, ప్రమీల, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

గౌరారం సాయిబాబ ఆలయంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే సురేందర్

గాంధారి, ఫిబ్రవరి 10: మండలంలోని గౌరారంలో సోమవారం నిర్వహించిన సాయిబాబా ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గ్రామానికి చెందిన న్యాయవాది దుర్గారెడ్డి దంపతులు మందిరాన్ని నిర్మించడం గొప్ప విషయమని కొనియాడారు.

సేవాలాల్ జయంతిని సెలవుదినంగా ప్రకటించాలి

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 10: సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15ని ప్రభుత్వం సెలవుదినంగా ప్రకటించాలని ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు లింబేశ్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం ఎల్లారెడ్డి పట్టణంలోని కార్యాలయంలో ఆర్డీవో మన్నె ప్రభాకర్‌కు వినతిపత్రం సమర్పించారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో గణేశ్‌నాయక్, సుభాష్ నాయక్, శంకర్ నాయక్, సంతోష్‌కుమార్ తదితరులున్నారు.

విద్యుద్దీకరణకు ఏర్పాట్లు

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 10: మండలంలోని హాజీపూర్ సడాక్ తండా జగదంబా సేవాలాల్ ఆలయం వద్ద విద్యుద్దీకరణకు ఏర్పాట్లు చేస్తానని మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ హామీ ఇచ్చారు. సోమవారం తండావాసులతో మాట్లాడిన ఆయన ఆలయం వద్ద ఏర్పాటుచేయడానికి విద్యుత్ స్తంభాన్ని అందజేశారు. దానికి కావాల్సిన హైమాస్ట్ లైట్లను తెప్పించి, బిగించే ఏర్పాట్లు చేస్తానన్నారు. ఆయనతో తండా పెద్దలు ఉన్నారు.

గ్రామ కార్యదర్శికి సన్మానం

పెద్దకొడప్‌గల్, ఫిబ్రవరి 10: మండల పరిషత్ కార్యాలయంలో సోమ వారం టీకారం తండా గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న పండరిని ఎంపీడీవో లక్ష్మీకాంత్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది కలిసి శాలువా కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

విద్యార్థులను అభినందిస్తున్న అడ్వలింగాల్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు

ఎల్లారెడ్డిరూరల్, ఫిబ్రవరి 10: విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అడ్వలింగాల్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం పిల్లలమర్రి శివ నర్సింహారావు సూచించారు. సోమవారం మండలంలోని అడ్వలింగాల్ పాఠశాలలో ఆయన పదో తరగతి విద్యార్థిని నాగలక్ష్మిని అభినందించి ఆయన మాట్లాడారు. పట్టణంలోని జీవదాన్ హై స్కూల్‌లో సీఎంఐ ఫౌండేషన్ డే సందర్భంగా 8,9,10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయిలో ''వాల్యు ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ సోషల్ ఛేంజ్'' అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో నాగలక్ష్మి మొదటి స్థానంలోనిలిచి రూ. వెయ్యి నగదు, జ్ఞాపికను గెలుచుకున్నదని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దేవేందర్, విజయ్‌కుమార్, సిద్దిరామాగౌడ్, రమేశ్, మహేందర్, శ్రీధర్, మురళిమోహన్, విజయ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'జీవవైవిధ్యం-పరిరక్షణ'పై అవగాహన

రామారెడ్డి, ఫిబ్రవరి10: సదాశివనగర్ మాడల్ స్కూల్‌లో ఎక్స్‌పర్ట్ టాల్క్‌లో భాగంగా కామారెడ్డి డెయిరీ కాలేజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సురేందర్ 'జీవ వైవిధ్యం-పరిరక్షణ' అనే అంశపై విద్యార్థులకు సోమవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నాగన్న బావిని సందర్శించిన విద్యార్థులు

నాగన్న బావి వద్ద గట్టు మైసమ్మ తండా పాఠశాల విద్యార్థులు

లింగంపేట, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని పురాతన కాలం నాటి నాగన్న బావిని గట్టు మైసమ్మతండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా బావి చరిత్రను విద్యార్థులకు వివరించారు. పురాతన కట్టడాలు చరిత్రకు సాక్ష్యాలుగా నిలుస్తాయని చెప్పారు. పాఠశాల హెచ్ఎం సుజాత, విద్యార్థులు ఉన్నారు.

ఆర్య క్షత్రియ సంఘం నూతన కార్యవర్గం

లింగంపేట(తాడ్వాయి), ఫిబ్రవరి 10: తాడ్వాయి మండల ఆర్యక్షత్రియ సంఘం కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జంగల్ దేమే రామచంద్ర రావు, ఉపాధ్యక్షుడిగా నాగులూరి కిషన్‌రావు, ప్రధాన కార్యదర్శిగా గడీల గోవింద్‌రావు, కోశాధికారిగా వాంకోజీ గోపాల్‌రావును ఎన్నుకున్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
భారత ప్రభుత్వ రంగ సంస్థ

అస్సెట్ రికవరీ శాఖ
#249/3RT, 1వ అంతస్తు, S.R. నగర్ మెయిన్ రోడ్, హైదరాబాద్-500038

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

దిగువ తెలిపిన రుణగ్రహీత(లు) మరియు హామీదారు (లు) నుండి యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు దిగువ తెలిపిన బకాయిలు రాబట్టుకొనుట కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/ఛార్జ్ చేసిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారిచే లాంఛనప్రాయ/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి **''ఎక్కడ ఎలా ఉన్నది అ